# భగవద్గీత నుండి తెలుసుకుని నేర్చుకోవాల్సిన విషయాలు

భగవద్గీత ప్రతిపాదించే విషయాలకు మూలము ధర్మము. అది తెలుసుకోవలసినదిగాన,వేదము ( తెలుసుకోవలసినది) చెప్పిన సత్యమును ప్రమాణముగా నిర్ణయింపబడిన ,ధరింప బవడవలసిన (ధర్మమునకు అర్థ,ము)ది.

వేద మేమిచేప్పుచున్నది? కనిపించు,వినబడు ఆలోచనకు తెలియు నది యంతయు బ్రహ్మమే . అనగా జగత్తు లో అంతయు బ్రహ్మమే. బ్రహ్మమే మూలము . బ్రహ్మమే కారణము,

వేదం,అనగానేమి?వేదమునకు అర్థము తెలిసికోనవలసినది.దేనిని తెలిసికొనవలయును?దేనిని తెలిసికోనుట వలన ఇక తెలిసికోవలసినది ఉండని ఏదియో అది'

వేదము అపౌరుషేయమని సనాతన వాక్కు. అనగా వేదములు మనుషులచేత వ్రాయబడినవి కావు.వేదం లోని మంత్రములన్నియు మహారుషుల ధ్యాన సమాధి స్తితిలో వారికి మనోద్రిష్టికి అవగతమైనవి.ఆ ఋషుల వలె, వారు సూచించిన ప్రకారము మంత్రం ను ధ్యానము చేసిన అదే అనుభూతి కలుగునని మనకు యోగుల జీవితములనుండి తెలియుచున్నది .

బ్రహ్మము కారణము,కారణములేనిది. అనగా బ్రహ్మమునకు అవసరముతో గానీ అవసరములేకయు ఉండునది .ఈ స్థితి ని నిర్లిప్తత , నిరపేక్ష గా గుర్తిమ్పవలయును. ఉదాహారణకు, విశ్వమంతయు ఎల్లప్పుడూ పరిభ్రమించు చున్నది. ఈ పరిభ్రమణకు బ్రహ్మము తక్క వేరొకటి(రు) కారణము కాలేడు (దు). ఎందుకనగా విశ్వములో బ్రహ్మము తక్క వేరొకటి లేదుకదా. అయినప్పటికీ బ్రహ్మమునకు విశ్వమును పరిభ్రమింప చేయ అవసరము లేదు. అందువలన బ్రహ్మమునకు కారణము లేదు. కారనముండుట,కారనములేకుండుట అనే విషయము దానివలన వచ్చు ఫలాపెక్షయే.

బ్రహ్మము తక్క వేరొకటి ఉన్నదనగానే చాల ప్రశ్నలు ఉదయించుతయే గాక, వాటికి తార్కిక రూపేణా సమాధానములు ఒకదానినిని మరొకటి ఖండించే పరిస్థితి ఏర్పడుతుంది. ఈకారణముచేతనే కాకుండా,యోగముతో బ్రహ్మ జ్ఞానము పొందినవారి అనుభవము, ఆ అనుభవము కోసరము చెప్పడిన శ్రద్ధ, అభ్యాసములు విశ్వమంతటిలో బ్రహ్మము ఒక్కటే ఉన్నదనే సత్యమును (సత్యమనగా భూత,భావిష్యద్వార్తమాన కాలములందు ఉండునది) రూడి చేస్తున్నది.

అసలు ఈ బ్రహ్మము యొక్క ప్రస్తావన ఎందుకు? ఆ విషయము ఎందుకు తెలుసుకోవాలి? అడిమానవులకే ఎందుకు పరిమితము? తెలుసుకోలేక లేక తెలిసికొన ఇష్టము లేక ఉన్న మానవునకు కలిగు నష్టమేమి? తెలిసికొన్న

లాభమేమి? ఈ ప్రశ్నలన్నిటికి భగవద్గీత సమాధానము చెప్పుచున్నది. అనగా వేదము చెప్పు సత్యమును సంక్షిప్తముగా, స్పష్టముగా చెప్పుచున్నది.

ముందు బ్రహ్మ అనగా ఎవరో తెలుసుకోవాలి. బ్రహ్మ అనగా పెద్దవాడు లేక జ్యేష్టుడు అని అర్ధము. బ్రహ్మ కు బ్రహ్మమునకు భేదమున్నది. బ్రహ్మమనగా అన్నిటికి మూలమై ప్రధమముగా ఉన్న నిర్గుణ, కాలాతీత సత్యమైన శక్తి. బ్రహ్మమునకు లింగ భేదమేమియులేదు.బ్రహ్మ మరియు బ్రహ్మమునకు సంబంధము అవ్యక్త స్టితి నుండి వ్యక్త స్టితి పొందుటలో మొట్టమొదుట వ్యక్తమైనది బ్రహ్మ. బ్రహ్మము అన్నిటికి మూలము,గొప్పది కావున దానిని పరబ్రహ్మ అనియు పరమాత్మ అనియు తెలియబడుచున్నది. దీనిని నిర్వచింప సాధ్యము కాదు. ఎందువలన అనగా ఏ నిర్వచనానికి అందక ఉన్నది.అందువలననే నేతి నేతి అనే పదముఅలతో దీనిని గ్రాహ్యము చేయ ప్రయత్యించిరి.

తెలిసికోవలసినది పరబ్రహ్మమే.వేదము అనంతము, కాని అవి అన్నియు ఒకే ఒక సత్యమునకు(converge) చేర్చుతవి. ఆ సత్యము తెలుపుచున్నందుకే ఉపనిషత్తుల రూపములో నున్న వేదసారాన్ని వేదాంతమన్నారు. భగవద్గీత కూడా ఒక ఉపనిషత్తు.

వేదము చెప్పునదే ధర్మము. ధర్మము అనగా ఆధారము ఇచ్చునది. దేనికి ఆధారము కావలెను?వేదమేమని చెప్పుచున్నది? అన్నిటికి పరబ్రహ్మ మూలమనీ,అన్నిటియందు పరబ్రహ్మ ఏ ఉన్నదనియు చెప్పుచున్నది. అనగా జగత్ లో ఉన్నదంతయు బ్రహ్మమే.జగత్ లో అనేక రకములైన స్తావర, జంగమ రూపముల లో ఉన్న చైతన్యము. వాటిని మనము అనేక విధముల విభజించి వివిధ పేర్ల తో గుర్తిస్తున్నాము. చైతన్యమున్న అన్నిటిని మనము జీవరాసులు అంటున్నాము.చైతన్యము లేని వాటి సంగతేమీ? వేదము నిజముగా తెలుసుసుకోవలసినది యైన అన్ని ప్రశ్నలకు సమాధానములు చెప్పుతనేగాక మరి ప్రశ్నలు ఉదయించ కుండను, సమాధానములు ఒకదానిని వేరొకటి ఖండించనట్లుగా ఉండవలెను కదా! విశాలమైన జ్ఞానము (బ్రహ్మ తత్వము)తెలుసుకునేటప్పుడు ,భౌతికమైన సామగ్రి సరిపోదని, దానికై అలౌకిక సామగ్తి కావలసి ఉంటుందని మన ఋషులు గ్రహించి, జ్ఞాన సముపార్జనలో కావలసిన మూలపరికరములు నిర్ణయించిరి. జ్ఞానమును గురించి వితరణ చేయునదేవ్వారు?పరికించి చూడ మనకు కనిపించు,వినిపించు పరిసరములన్నియు మానవుల మేధస్సు కు భౌతికపరికరములకు అందునవి సృష్టి,చరాచర జగత్తు, విశ్వ ములోఅంతర్గతమైన ఖగోళము, నక్షత్రములు మొదలైనవన్నియు గా తెలిసికొన్నాము. వీటన్నిటికి ఆధారము,ధరిమ్పచేయునది బ్రహ్మమేకదా. వీటిని గురుంచి ఆలోచించు శక్తి కలిగి ఉత్సాహము చూపించేది మానవులేకదా!. ఈ మానవులకు ఏ పరికరము వల్ల ఈ దృష్టి కలిగినదో తెలుసుకొన్న,దాని ప్రయోజనము పూర్తిగా విశ్లేషింప వీలగుతుంది.

ఈ విశ్లేషణ కు పూర్వము విశ్లేషణ చేయు పరకరము ఎదో తెలుసుకోవాలి కదా! ఈ ప్రక్రియ కి ముందు విశ్లేషానాన్నిచేయు వాని ఉనికి కావలెను. వ్యక్తమౌతున్న అన్నియు కొన్ని పరిధులలో నిభిడిమ్పబదినట్లు త్రుస్తున్నది. ఆ పరిధిలు ఉనికిని సూచిమ్పునవి, వాటి పరిమాణమునకు సంబంధించినవి గా తెలుసుకోవాలి. ఉనికి కాలబద్దము. కాలము ఉనికి మార్పులో ఉన్న రెండు సంఘటనల మధ్య ఉన్న విరామమము.అనగా వ్యక్తమగుచున్న వన్నియు కాలబద్దము,ఉనికి పరిమాణము కలవిగా కనపడుచున్నవి. వ్యక్తముగానివన్నియు

అవ్యక్తములే..ఉదాహరణకు ప్రతి జీవికి, ప్రతివృక్షజాతికి మూలమై కనిపించని బీజము వాటికి అవ్యక్తముగానుండి, వ్యక్తమగు వాటికి దోహదపడుచున్నవి. ఆ మూలమునులేక బీజమును ఆత్మ (మూలము) గా తెలిసికొంటే, ఆత్మ ఆ పదార్తములన్నిటిని ధరిమ్పచున్నదికదా. అది పదార్తములన్నితటికి ధర్మము. అవ్యకతమై, ధర్మముగానున్న ఆత్మకు వ్యక్తముగానుండుతకు కావలిసిన అంగములు ఆ పదార్థమునకు ప్రకృతి గా గుర్తించిన,అవి అన్నియు పంచ భుతములైన, ఆకాశము,వాయువు, జలము, అగ్ని,భూమి వల్ల ఉత్పన్నమైనవిగా ఉండుట చూచు చున్నాము. ఆకాశము ఇచ్చు అంగము మనస్సు అని వేదము చెప్పుచున్నది. ఆ మనస్సు పరిణామము బుద్ధి తరువాత అహంకారము గా రూపాంతరాలు చెందుతున్నాయని వేదమే చెప్పుచున్నది. వేదముల సారము ఉపనిషత్తులకు తలమానికమైన భగవద్గీత కూడా చెప్పుచున్నది. అనగా మూలము ఆత్మ, దానిని వ్యక్తముచేయు అంగములు ప్రకృతి అ నే పంచభూతములు,మనస్సు, బుద్ధి, అంతఃకరణ. ఈ మనస్సే అన్నిటిని విశ్లేషణ చేయగలిగిన శక్తి కలిగి వ్యక్త, అవ్యక్త పదార్ధములను వివరించుకోను చున్నది.అట్టి మనస్సు కనబడుచున్న చరాచర జగత్తులో ఒక్క మానవ జీవికి పరిణత చెందిన స్టితి లో ఉండుట ఆశ్చర్యము కదా!

మానవునకు వ్యక్తమైన చరాచర జీవ సముదాయము సృష్టి గా గుర్తిమ్పబడుచున్నది. మిగిలిన జీవరాసులకు ఈ సృష్టి వ్యక్తమమగుటలేదా? లేదు అనే సమాధానము చెప్పుట సమర్ధనీయముగా ఉండదు. కారణము వ్యక్తమగునవన్నియు అన్ని జీవులకు వాటి వాటి సమర్ధత మీద ఆధారపడి ఉండును. మనము ప్రకతిమైన వాటినన్నింటిని జీవులుగా నే గుర్తిమ్పవలయును. వ్యక్త మగునవన్నియ కాలబద్ధము కావున సృష్టి అంతయు కాలబద్ధము. కాలభద్ధమైన వాటన్నిటికి ప్రారంభము, అంతము ఉంటవి. ప్రరంభమును పుట్టుకయనియు. అంతమును మరణమనియు పిలుస్తున్నాము. దీనినే వేదము సంసారమని,జనన మరణ చక్రమని చెప్పుచున్నది. జీవుల సమర్ధత,జీవులు వ్యక్తగతులగుటకు కారణము, కారకుడు కూడతెలియాలి..వ్యక్తము, అవ్యక్త స్టితి నుండి వచినట్లు మనము బిజమునుండి ప్రతి జీవియొక్క వ్యక్తము నుండి గమనించూ చున్నాము. వ్యక్తమునకు మూలము బీజము లేక ఆత్మ అని తెలుసుకున్నతర్వాత అవ్యక్తము నకు మూలము పరమాత్మ అంటున్నాము. అందువలననే జగద్గురు శంకర భగవద్పాదులు “ఆత్మ,పరమాత్మ కు వేరుగాదు” అని చెప్పిరి. పరమాత్మ, ఈ జగత్తు అంతటికి వ్యాపి అగుటచే (వేద నిర్ణయం) సృష్టి కి కూడ కారకుడౌతాడు (ఔతుంది). కారణమును గురించి వేద ప్రోక్తమెమంటే.పరమాత్మ కారణ రహితుడు .అట్లే కారణభూతుడు కూడా. ఆత్మ బహు సూక్ష్మమై ప్రతి జీవికి చైతన్యము కలిగించును. ఒక జీవ్కి నుండి ఆత్మ నిష్క్రమించిన మిగులునది పంచభూతములతో నిర్మింపబడిన శరీరమే. ఆ శరీరము తిరిగి పంచాభూతములలోనే కలసి పోతుంది. అట్టి ఆత్మ పరమాణు సదృశము. పరమాత్మ, సర్వ జగత్తులకు మూలమగుటచేదాని పరిమాణమును తెలిసికొన శక్యముగాదు. అందువలన దానిని అనంతము గాతెలిసికొంటు న్నాము. ఈ విషయము వేదమే చెప్పుచున్నది. వ్యక్తమగునవన్నిటికి భూతకాలము,వర్తమానము, భావిష్యత్కాలము ఉండును. అనగా అవి కాలానుగునముగా పరివర్తనము చెందుతవి.వాటి జననము నుంచి మరణము వరకు పరవర్తన కు లోబడి ఒకే విధము గా నుమ్డకపోవడము వల్ల దానిని అసత్యమని తెలుసుకోవాలి. కారణము సత్యము ఎల్లప్పుడూ ఒకే విధముగానుండి కాలమునకు బద్దత లేక ఉండును. అందువలన పరమాత్మ సత్యమనబడుచున్నదని వేదము చెప్పుచున్నది. కాలమునకు బద్ధమైన వ్యక్తమంతా అసత్యమే. వ్యక్తమగు సర్వము అసత్యమే కదా. దీనినే జగద్గురు శంకర భగవద్పాదులు ఉపనిషాద్వాక్యమైన మిధ్య గా తెలిపి

# బ్రహ్మ సత్యం జగన్మిధ్య జీవో బ్రహ్మైన న పరా

అని ఘోషించిరి. ఈ విధముగా వ్యక్తావ్యక్తమైన అన్నిటిని నిలుపునది బ్రహ్మమే కావున బ్రహ్మమే ధర్మము. ఈ ధర్మము తెలిసికొన్న తరువాత దీనివలన ఏమి సాధింప వాలేనో ఆలోచిం పాలి. మానవుడు ఈ కన్పించు జగత్తు లో ఒక జీవి. ఆ జీవి ప్రశ్నించూ కుంటున్నాడు. ఆజీవి ఎందుకు ఆలోచింపుచున్నాడు?మానవేతర ఏ ఇతర జీవి ఇలా ప్రశ్నించ లేదు.దానికి కారణం మానవునకున్న మనస్సు బుద్ధి గా మారి ఛిత్తముగా పరిణత చెందగలుగు చుండగా, మిగిలిని జీవుల మనస్సు ఆ విధముగా మార్పు చెందుచున్న నిదర్శనము లేదు.హనుమ, జాంబవంతుల మొదలయిన త్రేతాయుగము వారిని, కారణ జన్ములైన వారిని పరిగణింప వీలులేదు కదా ! కారణము వారు సామాన్య జీవులుగా గుర్తిమ్పబడుట లేదు గదా! మానవ జీవి ప్రత్యేకముగా సృష్టిలో ఉన్న అపూర్వమైన చిత్రము. లేక మనస్సు ఏ తీరుగా పరిధులు లేకుండా ఎదుగగలదో చూపుటకు మానవ జీవి ఒక దృష్టాంతరము కావచ్చును. మనస్సు పరిధులు లేనంతగా వృద్ధి చెందగలుగునని తెలిసికొన్న వారు మనస్సు ఆకసమునుండి ఉద్భవించినదానిగా గుర్తింప గలుగు చున్నారు. మనస్సు పరిధి లేనంతగా పెరిగిన ఏమియగును?ఈ ప్రశ్నకు సమాధానమే జగద్గురు శంకర భగవద్పాదులు చెప్పు సత్యము –"జీవి బ్రహ్మము న కు సంబంధముండి, దానికన్నా వేరుగాదు". మరి జీవి తరువాత ఏమి అలోచిమ్పును? తాను, బ్రహ్మము నకు భిన్నము కాదని తెలిసిన, బ్రహ్మము తనతో సమానము లేదా తనే బ్రహ్మముగా ఎందుకు కాదు అనే ప్రశ్న వేస్తాడు కదా!

ఈ ప్రశ్నకు సమాధానమే మనకు వేదము, ఉపనిషత్తులు (భగవద్గిత కూడా ఉపనిష త్తే) వివరించి, సందేహ నివృత్తి చేయడమేగాక కర్తవ్య నిరూపణ చెయుచూ, ఆ కర్తవ్య సాధనలో వారి వారి యోగ్యతకు సరిపడే విధానమును సూచింపుతున్నది. ఎందుకనగా ప్రశ్నవేయు మానవుని బుద్ధి,అభిరుచి లమీద ఆధార పడు యోగ్యత నిర్ధారణ చేయుచూ, యోగ్యత పెంపు చేయు విధము, ఆవశ్యకత కూడా వివరింపవలెను కదా!

పరమాత్మ యొక్క వ్యక్త స్వరూపము కాలబద్ధముగా, అవ్యక్త స్వరూపము కలాతీతముగా గుర్తించి తిమి. స్వరూపము అనేపదము వేరు విధముగా పరమాత్మను తెలిసికోనలేము కనుక ఉపయోగిం చుచున్నాము.ప్రతిజీవి యొక్క అవ్యక్త రూపము తెలిసికోనలేకున్నాము.కాని వ్యక్త రూపములో ప్రతిజీవిని గుర్తింప వీలగుచున్నది. వ్యక్తమగు పరమాత్మ ను కూడా మనము గుర్తిమ్పలేకున్నాము. వ్యక్తమగుచున్న చరాచర జగత్తును సృష్టి గా తెలిసికొంటు న్నాము. ఆ సృష్టి యందు ఏ రెండు జీవులూ ఒకేవిధముగా లేకుండుట, వైవిధ్యము అవగాహనకు వచ్చినది కూడ మానవునకే. అనగా సృష్టియండలి అన్ని జీవరాసులయందు మానవుడు తన మేధా శక్తి మిగిలిన వాటికంటె ఎక్కువ అని నిరూపించుకున్నాడు. మానవుని మేధస్సు అక్కడితో ఆగక ఇంకా పైకి చూడగల్గి. జీవుల జీవన పరిమాణము కాలబద్ధమని, కాలాతీతమైన పరిస్తితి ఉండుట సాధ్యమని తెలుసుకోగలిగాడు. ముందు కాలబద్ధమైన జీవన విధానమునకు ఆలోచన పరిమితి చేస్తే, ఆ కాలములో మానవుడు దేనివల్ల జీవించాగలుగుతాడో, దీనిని సుఖమనుకుం టాడో తెలిసికొన్నాడు. సుఖము కానిది కూడా ఉంటుందని తెలిసికుని దానిని దుఖముగా నిర్వచించిన మానవుడు ఆ శాశ్వత సుఖము మాన వ జీవిత కాలములో సాధ్యముకాదని కూడా తెలిసికోన్నాడు. కాలబధమైన మానవ జీవితము(,జంతుజీవన సరళిని చూచి లేక స్వయముగా అనుభవమువల్ల తెలిసి కొని), భయము, ఆకలి, నిద్ర, మైదునము లతో ముడి పడి ఉన్నదని తెలిసికోవలెను. మానవ జీవితములోని విసిష్టత ఆలోచన చేసి నిర్ణయము

చేయగలుగుట . ఈ పరిస్తితిలో మానవులు సమాజ నిర్మాణము చేయవలసివచ్చింది. కారణములు వెదుకనక్కరలేదు. భయము,నిద్ర,మిధునము,ఆహారముఆకలి(ఆకలి) తీర్చుకొనుటకు ఒక భద్రతా వలయము కావలెను. ఆదే సమాజ నిర్మాణము చేత, అదికూడా నియమానిబద్ధతలచేత రూపొందింపబడిన సమాజము, సాధ్యమని తెలిసికొన్నాడు. అట్టి సమాజానికి కావలసిన నియమ నిభంతతలు ఎవరు చేయాలి? సమాజములో భయము, నిద్ర, మిధునము ఆకలి తీర్చ వీలగునట్లు ఆలోచన చేయవలేనుకదా. దీనికి పర్యవేక్షణ,నైతికత కావాలి. అట్టి నిర్నయములు జన సామాన్యమునకు ఆమోదయోగ్యము,అందరికి లాభము(శ్రేయస్సు),నష్టమేమైనా ఉంటె అదికూడా సమాజ శ్రేయస్సుకు తగినదిగా ఉండవలేను. అట్టి నిర్ణయములు చేయగలవారు జనహితము చేయువారు,స్వార్ధరహితులు,దూరదృష్టి ఉంచి బహు కాలము సమాజము మనుగడచేయుట చేయ అభిలాష కలిగి వాటిని సమాజముచేత ఆచరణ చేయిమ్పగలిగి ఉండాలి. ఏ పద్ధతి అవలంబించినా అది వేదము ప్రమాణముగా, దాని పై అధారపడి ఉండునట్లు తీర్చి దిద్ద వలసి ఉండును. ఈ ప్రక్రియ జరుగుటకు వేదమునుండియే స్ఫూర్తి దొరకుచున్నది. కాలబద్ధమైన సృష్టి చేయుటకు, పరమాత్మ తన మొదటి వ్యక్త రూపమైన బ్రహ్మ రూపమున కర్తవ్యము కొసరము తపస్సు చేసెను. అనగా కర్తవ్యము తెలియుటకు ఏకాగ్రత, దానికి తపస్సు లేక ధ్యానము మాత్రమే దారి అని వేదనిర్నయము. తపస్సు వలన కలిగిన కర్తవ్య నిర్వహణా పటము తెలిసికొని,తన అనుభవము జోడించి రూపొందించిన పధకము మనువు అను రాజర్షి (అనగా తపస్సు చేతను,పాలించూ అనుభవమున్న) ఈ సమాజము ఏ విధముగా పరస్పర సంఘర్షణ చాల తక్కువ ఉండే పదకమునకు మూలము, ఆధారముగా కుటుంబము ను తేసికొనెనెఉ. ఈ కుటుంబ వ్యవస్థ అన్ని జంతు వులలో ఉన్నది. జంతు సంఘములో జననము, శైశవ పాలనకే పరిమితమైన కుటుంబ వ్యవస్థ, మానవ సమాజములో ఒక నిర్దిష్ట రూపము కలుగుటకు మనువు చే నిర్మింపబడిన సాంఘిక ధర్మములే. వేదము శృతి అనియు, మను సంఘటితమైన సాంఘిక ధర్మములు స్మ్రితి అనియు పిలువబడి, కాల బద్ధమైన మానవ సమాజానికి ఆధారములుగా, కావున ధర్మములుగా గుర్తింపుపొందినవి. వేదము, సనాతనమైన ఆలోచనల పర్యవసానమే సనాతన (హిందు లేక వైదిక లేక సనాతన ) ధర్మముగా తెలిసికొనవల యును. దీనిని ప్రపంచమునందు ప్రచారములో ఉన్న భాషలో హిందు మతము గాచేప్పబడుచున్న దానిని స్వామీ వివేకానంద సవరించి సనాతన ధర్మ మని చెప్పి నప్పటికీ, ఈ ధర్మమును ఇప్పటికి ఒక మతముగా వాడుచూ, మతమునకు ధర్మమునకు భేదము లేమిగా పరిగణించు ఈ అపర మేధావులను,వారినే అనుసరించు మిగిలిన సనాతన ధర్మ ఆచరణ చేయువారు చాల దయ చూపవలసినవారు. ఒక విషయము తెలిసికొని సందేహములు నివారించుకోనుటకు చేయు తర్కమును హేతు తర్కమని, ఏమియూ తెలియనివిషయము,లేదా మిడిమిడి జ్ఞానముతో అభిప్రాయములు ఏర్పరుచుకొని లేదా ఇతరుల అభిప్రాయములు నమ్మి చేయు తర్కము కుతర్కమంటా రుగదా. హేతు తర్కముతో తెలియచేప్పవచ్చును. కుతర్కము చే కాల నష్టము తప్ప ఫలితము శూన్యము.

వేద సమ్మతమైనన, కాల బద్ధమైన సృష్టి రెండు ధర్మములను పొందింది. మొదటిది వేదమే ధర్మము,అదియే పరబ్రహ్మ అనీ,రెండవది మను నిర్మితమైన స్మ్రితి. స్మ్రితి కాలబద్ధము,వేదము(శ్రుతి) కాలాతీతము. కాలబద్ధమైన స్మ్రితి నిర్మాణ కర్త మనువు కూడా కాలబద్ధుడే. అటులనే,కాలబద్ధమైన సృష్టి యొక్క కర్త (వేదము చెప్పిన పరబ్రహ్మయొక్క మొదటి వ్యక్త రూపి) బ్రహ్మ కూడా కాలబద్ధుడే. వేదము చెప్పుచున్న దాని ప్రకారము,బ్రహ్మకు భూమి మ్సృష్టి మానవునికున్న కాలమానమునుసరించి, ఒక భూ సంవత్సరము బ్రహ్మకు ఒక రోజు(ఆయన కాలమానములో).అట్లె బ్రహ్మ జీవిత కాలము (బ్రహ్మ మానములో ౧౦౦ సంవత్సరములు) లో, 14 గురు మనువులుందేదరు. ఈ ప్రణాళికలో

గమనించ వలసినది, "స్మృతి కాలానుగుణముగా శ్రుతి బద్దమై ఆ కాలమునకు చెందిన మనువుచే నిర్మింపబడుపబడి, ఆ మనువు జీవిత కాలమునకే వర్తించు ధర్మము". మానవ సమాజముతక్క మిగిలిన జీవరాసులన్నియు ఈ ధర్మములకు బద్దులు. మానవుదోక్కడే ధర్మ వ్యతిరేకము చేయగల శక్తి గలవాడు.మానవునకు ఈ శక్తి ఉండటం, మిగిలిన జివరాసులకు లేకుండటం నకుగల కారణమేమి? మనస్సు వికాసము పొంది బుద్ధి గా మారె పరిస్థితి మానవ జన్మతో సంక్రమించుట వల్ల ఈ అవకాశం మానవునకు కలిగినది. ఈ వికాసమునకు కారణమేమి? కాల బద్ధమైన సృష్టి లోలో ఉన్న అన్ని జీవులకంటె ఉత్క్రుష్టమైన స్టితి కల్పించుటకువివరణ సులభము. కాలబద్ధమునుండి కాలాతీత స్తితిని తెలిసికోనవలేనన్న ఈ వెసులుబాటు అవసరము. పరిమితము నుండి అపరిమితము తెలిసికొనుట వలననే పరబ్రహ్మ ను గుర్తింప వీలగును. అనగా మానవ జన్మ,కావలెనన్న కాలబద్ధమై జంతుజీవితము గడుపుటకు కాని,కాలాతీతమైన తిని పొంది తదనుగునముగా వేదము చెప్పు పరబ్రహ్మ ను తెలిసికోన కలిగి, తాను పరబ్రహ్మకు భిన్నము కాదనే సత్యమును గ్రహింప వీలగుచున్నది.

ఈ పరిస్తితి మానవునకు కలుగుటకు, కలిగినప్పుడు ఏమి జరుగుతోందో. ఏమిచేయ శ్రేయస్సో వేదవిహితమైన సత్యమును తెలియజేసే ప్రాధమిక , అత్యోన్నత విజ్ఞానం భగవద్గీత. భగవద్గీత ప్రాధమిక దశలో ధర్మబద్దమైన కర్తవ్య సూచన చేయుచూ, అత్యోన్నత దశలో పరబ్రహ్మను గుర్తింపుట, చేరుట కు మార్గ నిర్దేశము, వారివారి అర్హతను అనుసరించి చెప్పుచూ, అందరికి ప్రామాణిక గ్రంథము గా ఉండునది.

ప్రాధమిక దశలో ( అనగా కాలనిబద్ధ,వ్యక్తమైన జీవ), తెలిసికోవలసిన విషయములు, ముఖ్యముగా మానవజీవితములో కోరు ఆనందము ఎక్కువపాలుండుటకు. ఉందునట్లు మలచుకోగలందులకు నడచుకోవలసిన పద్ధతులు, అనుసరింపవలసిన ధర్మములు భగవద్గిత చెప్పుచున్నది. ఈ కాలబద్ధ జీవితము ఆధారముగా, శాశ్విత ఆనందము పొంద వీలగునని. దానిని పొంద మానవ జన్మ యొక్క పరమధర్మమని భగవద్గిత చెప్పుచూ, మార్గ నిర్దే శము చేయుచున్నది. మానవజన్మ మిధ్య గా వర్ణించినారు.

అనగా అది సత్యముకాదు, అట్లని అసతత్యము కూడా కాదు.మానవ జీవితము, ఇతర చరాచర సృష్టి కాలబద్ధమై ఉండుటవల్ల, అవి ఎల్లప్పుడూ ఉండవు. అందుకని అవి సత్యము కావు. కాలబధధమైన జీవితములో నిన్న, నేడు, రేపు అనుభవములో ఉన్నవి. అందువలన అవి అసత్య,ము కూడా కావు. ఈ మిధ్య అసత్యము నకు సత్యమునకు మధ్య ఉ ఉండి అసత్యములోకాని సత్యములోకాని కలసిపోవుట సాధ్యమని వేదము.భగవద్గీత చెప్పుచున్నవి. మిధ్య అసత్యములో కలయుట అనగా జీవి తన ఉనికి తాను తెలిసికోలేక, జనన మరణ చక్రము లోతిరిగి , మరల మిధ్యలో నే ఉండుట. మిధ్య సత్యములో కలయుట అనగా జీవి, తన ఉనికి తాము తెలిసికొని పరమాత్మ లో ఐక్యము చెందుట. ఈ పరిణామము ఏ విధముగా జరుగును? ఏది ఆవశ్యకము?

ముందు,సృష్టి ఎందుకు జరుగుతున్నది? సృష్టి కి పరమాత్మ కు ఉన్న సంబంధమేమి?ఈ ప్రశ్నలకు సమాధానము తెలిసిన పై ప్రశ్నలకు సమాధానములు చెప్పుటకు వీలగును. వేదము కనబడునది,కనబడనిది ( అనగా వ్యక్త,అవ్యక్త ములు) అన్నియు పరమాత్మయే అని చెప్పుచున్నది. పరమాత్మ,పరమేశ్వరుడు అనికూడా చెప్పుచున్నది. పరమ్మత్మ అవ్యక్త రూపములో ఒక మనస్సు రూపంలో ఉండవలెను. ఆ మనస్సు కూడా చంచలమై ఉంటుంది. దానియందు ఒక భావము ప్రయత్నరహితముగా ఉద్భవించుట సాధ్యము.వేదము దానిని నిష్కామ

భావమంటున్నది. పరమాత్మ అన్నిటికి బీజము, కారణము.అకారణము కూడా అగుటచే ఆ భావమును నిష్కామ భావమనుట  సరిగానే ఉంటుది. ఆ భావమెంత కాలము పరమాత్మ అవ్యక్త స్తితి లో జరుగుతుంది? ఒక త్రుటి. అనగా ఒక సెకనులో ౩౨.౪ వ భాగము. ఆ భావము పరమాత్మకు ఒక త్రుటి ఉండిన,భూ కాలమానమున సృష్టి కాలమగునుకదా ఈ విషయము వేదము పరమాత్మ యొక్క పరమేశ్వర తత్వమున కలుగు నిష్కామ ఇచ్చ అని తెల్పుతున్నది.

సృష్టి లో ఉన్న జీవరసులాన్నియు పరమాత్మ నిష్కామ భావన వల్లఏర్పడుట వల్ల, అవికాలబద్ధమగుటయే కాని,పరమాత్మకు భిన్నము కావుకదా. సృష్టి కాలబద్ధము, పరమాత్మ కాలాతీతము. అదియే భేదముగా కనపడుచున్నది. ఆ సృష్టిలో మానవజీవి ఉత్కృష్టమైన మనస్సు తో ఉద్భవిం చుటవల్ల, మానవుదొక్కడే మిధ్య ను అధిగమింప సమర్ధుడు. సమర్ధత ఉపయోగిం చు కొనిన తాను కాలాతీతము, సత్యము కావచ్చును,లేదా ఆ మిధ్యలోనే ఉండవచ్చును.కాలతీతము, సత్యము ను పొందిన మానవుడు పరమాత్మను చేరును. మిధ్యలో ఉన్న మానవుడు ఏ మగును? అనగా మిధ్యలో ఉన్న జీవరాసుల పరిస్తితి ఏమి?

మిధ్య అందు ఉన్న జీవులన్నియు. మానవునితోసహా, వారి వారి కాలముననుసరింఛి మిధ్యయందు స్తితులై తరువాత లుప్తులై పోయెదరు. మొదట వున్నది సత్యము లేక కాలాతీతము,లేక పరబ్రహ్మ,లేక పరమాత్మ.ఈ మిధ్య అనేది  ఆ పరమాత్మ మనస్సులో జనించిన భావము వలన ఏర్పడినది. ఆ భావము కార్యరూపము పొందగా మిధ్య ఏర్పడింది. ఆ మిధ్య యొక్క కాలబద్దత, పరమాత్మ యొక్క భావ ఫలముయొక్క కాలబద్ధతయే. అది పరమాత్మ యొక్క లిప్త కాలము. ఆ లిప్త కాలములో ఉదయించిన భావము కార్య ద్రూపము దాల్చి సృష్టి జరిగిన,దాని కాలము మానవసమాజమునకు అనేక యుగములుగా,బ్రహ్మ యొక్క ఆర్దాయముగా వేదమువిశద పరుస్తున్నది.మిధ్య అనేది సృష్టికి సంబందించిన కారణంగా మిధ్య యొక్క కాలపరిమితి బ్రహ్మ ఆయుర్దాయమే.

సాధారణంగా అందరు అడిగ్రే ప్రశ్న-“సృష్టి ఎందువల్ల కలిగింది?”. వేదము చెప్పునది ఏమన “ సృష్టి పరమాత్మ యొక్క ఇష్టమువల్ల జరిగింది”. ఈ సమాధానము అందరికి సంతృప్తి ఇవ్వదు. కారణము మానవ శక్తి కి అందుబాటులోవున్న పరికరములకు సరిపోవు సమాధానము చెప్ప వీలులేదు. మానవ పరధిలో ఉన్న పరికరాలతో ఈ సృష్టి అంతయు అర్థము చేసికొనే పరిస్థితి లేదు. ఇక సృష్టియే గాక పరమాత్మ అనే సత్యముయొక్క పూర్తి అవగాహన ఎట్లు సాధ్యము? ఈ ప్రశ్నకు భగవద్గీత సమాధానము చెప్పుచున్నది.

సృష్టి పరమాత్మ యొక్క ఒక త్రుటి లో కల్గిన భావపు కార్యరూపమని చెప్పిన, సందేహము కలుగక మానదు. మొదటి సందేహము-పరమాత్మ కు భావము అవ్యక్త రూపములో ఉండగా ఏ విధముగా కలుగును? రెండవ సందేహము-పరమాత్మ భావణ చే సృష్టి జరిగిన,ఆత్మ గా లేక జీవిగా ఉన్మ్న వారి భావన కార్య రూపము దాల్చవలేనుకదా?

వీటన్నిటికి సరైన సమాదానమిచ్చుట యేగాక, అ సమాధాన పర్యవసానము స్వానుభావములో తేలిసికోను విధముకూడా భగవద్గితయే చెప్పుచున్నది.

ప్రశ్నలు వేయువానికి శ్రద్ధ ఉండవలెను. వాటి సమాదానములను స్వయముగా అనుభవముతో గుర్తించుటకు భగవద్గీత కోరునది అభ్యాసము.జ్ఞానము (పరమాత్మ)లేక ఏ విధమైన తెలిసికోదగ్గ విషయములలో కావలసినవి శ్రద్ధ,మరియు అభ్యాసము మాత్రమేనని కూడా భగవద్గీత చెప్పుచున్నది. ఈ శ్రద్ధ , అభ్యాసము ఏ విషయమును గ్రహింప తలచినా అవసరమేకదా!

పరమాత్మ సృష్టికి ఉపయోగించిన వస్తువులను ప్రకృతి అంటారు.అవి పరమాత్మ స్వరూపములైన పంచభూతములు(అనగా భూమి,అగ్ని,జలము,వాయువు,ఆకాశము),మనస్సు,బుద్ధి, అహంకారము. ఈ ఎనిమిది ప్రకృతి వస్తువులను వివిధ మాత్రలలో సృష్టియందు అన్ని జీవరాసులలో ఉంటాయి. మానవునిలో మాత్రము బుద్ధి అభివృద్ధి చెంది స్వయం నిర్ణయమునకు ఉపయోగపడుచున్నది. ఈ మానవ బుద్ధి వికాసము చెందుటకు,వినాశనము చేసికొనుటకు కూడ ఉపయోగింపబడుచున్నది. శ్రీమద్భాగావత్పురాణము, భగవద్గీత చెప్పునదేమన "మానవాళి లో,కోటికో , ౧౦ కోట్ల కో ఒక్కరు మాత్రమె వికాసమునకు ఉపయోగించు కొనగా మిగిలినవారు వినాశనము (నాశనము లేక అభివృద్ధి నిరోధక పద్ధతి)అవలంభించుచున్నారు.వికాసమనగా తన ఉనికి నుండి ఉన్నతస్థాయికి వెళ్ళుట.మానవజన్మకూడా మిధ్య కు లోబడియున్నందున, మిధ్య నుండి బయటపడుట ఉన్నతస్థితి కి చేరుకోవడమే.ఉన్నతికి చేరు ప్రయత్నము చేయుట, చేయకబోవుట మానవునికి ఇచ్చికము. భగవద్గీత మానవుడు ఉన్నతికి చేరటమే ధ్యేయమని,మిధ్యా జీవితములోధర్మదద్ధముగా, దుఃఖరహితముగ జీవించి,ఉన్నతిని సాధించి కాలాతీత స్థితిని పొందుటకే జీవితము ఉపయోగిమ్పమని చెప్పుచున్నది. అట్లుగాక మానవజీవితమును అర్ధ, కామ పురుశార్ధ ములకే ఉపయోగించుకొనిన, కాలాతీత స్థితి పొందక, ఆత్మ మిధ్యలోనే ఉండుటవలన శరీరము తరువాత శరీరము దాల్చుచునే ఉండి, పరమాత్మ యొక్క త్రుటి కి ఎంతకాలము పట్టునో, అంతవరకూ (ప్రళయమువరకు) జనన మరణ చక్రమున తిరుగుచుండునని కూడా చెప్పుచున్నది.

మానవజీవికి సాధారణముగా ఉన్నతి పొంద ఆలోచన ఏల కలుగదు?మానవ జీవికి ఐచ్చిక పరముగా దొరకిన వరము, అర్ధ,కామ సంబంధమైన కోరికలు, వాని వల్ల కలుగు తాత్కాలిక ఆనందము నకు వినియోగము చేయబడుచున్నది. దీనికి కారణము ఆత్మ, తాను తీసుకున్న శరీరమే తాను అనియు,తాను అత్మస్వరూపుడని మరచుటయు. ఈ భావన కలుగుట మాయ వలన జరుగుచున్నది. మాయ అద్దముపైన ఉన్న ధూళి వాలె, అత్మజ్ఞానమునకు అచ్చాదనగా ఉన్నది.

ఆత్మకు మాయ ప్రభావావము ఉండగా,పరమాత్మకు మాయ ప్రభావావము ఎందుకు లేదు? ఆత్మకు శరీర పరముగా అహము అనేది కలిగి,కోరిక ఆ ఆహముకు సంబంధించినదిగా ఉన్నది.పరమాత్మ కు కలిగిన కోరిక(భావము)కు ఆహమనే భావనే లేదు. ఇంకొక విధముగా ఆలోచించిన, అంతయు పరమాత్మఅయినప్పుడు, మానవ శరీర ధారి ఐన ఆత్మ, ఐచ్చికత కారణముగా, తాను పరమాత్మకు భిన్నమని తలచుటయే మాయ అవరించుట.

మరొక విషయము గణన లోకి వస్తుంది. ఆత్మ శరీర ధారి ఐనప్పుడు కాలబద్ధత కలిగి, అహము అనే భావన వల్ల, కర్మ అనేది ఉద్భవించుతుంది. కర్మ ఏ పరిస్థితులలో అత్మకు చుట్టుకొంతుందో విశదముగా పరిశీలించినప్పుడు అవగతమయ్యే కారణములు కోరిక వలననే అని తెలుస్తున్నది. కోరికలేక,లేక కోరవలసిన పరిస్థితి లేక ఉన్న ఆత్మ కు

కర్మచుట్టుకొనదు. కర్మ చుట్టుకోనని పరిస్థితి నిష్కామ కర్మవల్ల కూడా కలుగుతుంది. నిష్కామ కర్మ అనగా ప్రకృతికి అధిగమించని కామము. ప్రకృతి(సహజము) అనేది పంచభూతముల సంబంధము కలవి,మనస్సు,బుద్ధి,అహంకారము గా తెలిసికొవలయును.శరీర ధారణకు అవసరమైన ఆహారము, దాని సముపార్జన ,ఉదాహరణగా కర్మగా భావింపబడదు. దానికి ఆలోచన,బుద్ధి, అహంకారము కూడా ప్రకృతియే.

అసలు శృష్టి ఎందుకు జరుగుతుంది? మిధ్య, మాయ ఎందుకు రావాలి? ఈ ప్రశ్నలు సాధారణముగా అందరు తెలిసికోనగోరుతారు, కొందరు వితర్క బుద్ధితో ప్రశ్నిస్తారు. తెలిసికోనగోరు వారు నిసతముగా ఆలోచింప ఈ విషయము అవగతమగుతుంది. పరబ్రహ్మ వ్యక్తావ్యకతరూపములో ఉందును.వ్యక్తరూపమనగా శరీర ధారణ చేయవలేనుగదా! శరీరము అనగానే సృష్టి కి మూలము కనబడుతుంది. పరమాత్మ అవ్యక్త రూపములో భావింప వీలున్నదికదా. ఆ భావనే సృష్టి రూపమై మిధ్యా ప్రపంచములో జనన,వృద్ధి,లయ జరుగుచున్నది.మాయ, ఆత్మ స్వరూపులకు నిజ తత్త్వమైన పరమాత్మకు తాము భిన్నము గా అహమును కలుగజేయుచున్నది.

దీనినే వేదము మరోకవిధముగా చెప్పును."పరమాత్మ ఇచ్చ మూలము గా సృష్టి జరుగుచున్నది". ఇచ్చ అనగా మనోభావమని కూడా చెప్పవచ్చుగదా.పరమాత్మకు మనస్సు ఉందునా? మనస్సు ను పంచాభూతములలో ఆకాశాముగా వేదమే చెప్పుచున్నది. పంచాభూతములన్నియు పరమాత్మ స్వరూపమేగదా.అందువలన మనస్సు కూడా పరమాత్మ యొక్క సహజగునముగా గుర్తింపవచ్చు

పరమాత్మ ఇచ్చ కు పరిణామము సృష్టి అయినప్పుడు మానవుడు ఆత్మస్వరూపుడు కావున,అతని ఇచ్చకు గూడ పరిణామము ఉండవలేనుకదా. వేదము సరిగా ఈ ప్రశ్నకు సమాధానముగా "అవును" అంటుంది. అందువలననే భగవద్గీత, "మానవులు తమతమ ఇచ్చలను(కోరికలను)నెరవేర్చుకొనుటకు వివిధ దేవతా స్వరూపములను కొలిచినను, ఫలము ఆ పరమాత్మయే ఆ దేవతామూర్తుల వల్లనే పొందునట్లు చేయును",అని చెప్పుచున్నది.

అయితే మానవజీవి కాలబద్ధత వలనను,మానవుని అహంకారము (తాను, తనుపొందిన సరీరమే అనుభావన, తాను పరబ్రహ్మ కన్నా భిన్నమనే భావన ) వలనను కోరికలు సిద్ధించుటలో జాప్యమగుచున్నది. అంతేకాక మానవుని కోర్కెలు ఎక్కువగానుండి, వాటి ప్రాధాన్యత ప్రకారము నెరవేరుట జరుగుచున్నది. అయితే మానవుని అన్నికోరికలన్ని, అతని జీవితకాలములోనే నేరవేరునా ? ప్రత్యక్షముగా అట్లుజరుగుటలేదని అనుభవములో తెలియుచున్నది. కాని,కోరికలు తీరనంతవరకు ఆత్మ, పరమాత్మ కు దూరము గానుండును.ఎందువలన అనగా పరమాత్మ భావన వెంటనే కార్యరూపము దాల్చి ఆ భావజనిత కోర్కె తీరుట గమనించగా ,పరమాత్మ కు ఆత్మకు భేదములేని స్థితిలో ఆత్మ యొక్క కోర్కేలుకూడా తీరవలేనుగాదా. అందువలన ఆత్మ యొక్క కోరికలు పూర్తిగా తీరువరకు పరమాత్మ కు భిన్నముగా నుండవలెను. అనగా కోర్కెలు తీరువరకు ఆత్మ మిధ్య పరమే. కాని ఆత్మ శరీర గతియై, శరీరము కోల్పోయిన తరువాత కూడ మిధ్య లో ఉండెనేని శరీరము మరల పొంద అవసరము కలుగుచున్నది. శరీర ధారణ, ఆత్మకు కోరికలన్నీ తీరువరకు కావలసియే ఉండును. కోరికా బద్ధమైన ఆత్మ ఇట్లు జనన, మరణ చక్రములో, కోరికలు తీరువరకు తిరుగుచునే ఉండవలెను. ప్రతి జన్మలో కోరికలు వస్తూనే ఉండుటవల్ల ఈ కోరికలు ఒక పెద్ద రాసియై" సంచిత" కర్మగా పిలువబడుచున్నది.అందుండి ఒక ప్రబలమైన కోర్కె తో తిరిగి మానవ శరీరము దాల్చుటకు సంచిత కర్మ నుండి కొంత భాగముగా "ప్రారబ్ధ "కర్మ తో ఆత్మ

జననమొందును.ఇక మానవ శరీర గతుడైన ఆత్మ ఆ జన్మలో చేయు కర్మ -కోరికల పర్యవసానము “ఆగామి” కర్మ గా చెప్పబడుచున్నది.కర్మ, కోరికల కార్యరూపమే.అయితే ఎ జీవికైనా ప్రకృతి వల్ల ఉత్పన్నమయ్యే కార్యమేది కర్మలో చేరదు . ప్రకృతి అనగా పంచ భూతములకు,మనస్సు,బుద్ధి,అహంకారములకు సంబంధముగలిగి,తాను పరబ్రహ్మకన్న భిన్నమనే తలంపు లేక యుండుట. మానవునకు ఈ విశ్లేశనము చే మయా స్వరూపము తెలిసినపిమ్మట మాయ ను ఎందుకు విడువదు? ఈ ప్రశ్న బహు క్లిష్టమైనది.మానవునకు అన్ని విషయములు సూత్రప్రాయముగా తెలిసినను,అతని అహము అడ్డు వచ్చి, మాయ లోనే ఉండుటకు నిర్ణయించుకుంటాడు.

కర్మ మూడు భాగాములుగా-సంచిత,ప్రారబ్ధ,ఆగామి విభజింపబడగా, అందు ఆగామి కర్మ,మానవుడుకొన్ని నిభంధనలకు బద్ధుడై,ధర్మానుసారముగా జీవించిన (ప్రకృతికి విరుద్ధమైన కోర్కెలు లేకుండా) మానవునకంటదు. సంచిత కర్మ పోగొట్టుకొనుటకు భగవద్గీత మార్గములు. భిన్న భిన్నముగా ప్రవృత్తి కల మానవులకు సరిపడునట్లు చెప్పుచున్నది.ప్రారబ్ధ కర్మను జీవి ఆ శరీరము తోనే అనుభవింపవలెను.ఒకవేళ గురు కృపతో ఆ కర్మ నాశనము జరిగిన లేక మరొక జన్మకు మార్చినా ఆవిధముగా జీవిని భరించును.

మొత్తము మిధ్యాప్రపంచము పరిశీలిన్చగా, అవగతమగుచున్న విషయములు. ౧.జీవి తనను ఆత్మ గా గుర్తింపలేని స్థితి మిధ్య లోనే ఉన్నది.౨.మిధ్యా స్థితి లో చేయు కర్మ తిరిగి జీవిని మిధ్యా స్థితి కే చేరుస్తుంది. కర్మ పూర్తిగా అనుభవించుట, లేదా నాశనముగావించుట జరిగిన గాని మిధ్య నుండి బయటకు జీవి రాలేదు.౩.మిధ్యాస్తితిని అధిగమించుట మానవ జీవికి సాధ్యము.౪.మాయ వలన జీవికి మిధ్యా ప్రపంచము సత్యముగా కనిపించును.౫. కర్మ రాహిత్యమే మాయా నాసనమునకు తరువాత మిధ్యను అధిగమించుటకు సాధ్యము చేయు గలుగుతుంది.

మానవజీవి జన్మ పొందినతరువాత, తాను ఆత్మా సద్రుశుడననే విషయమునకు ప్రాముఖ్య మివ్వక, తనస్వతంత్రమైన మనస్సు, తరువాత బుద్ధితో తాను శరీర గతుడు గా” **అహము** “ను పొందుటవల్లనే, మాయ లో పడిపోతాడు. దీనికంతకు కారణము మాన వుని బుద్ధితో తీసికొనే నిర్ణయము.

మానవునకు కల వేసులబాటును వేదము ఎలా చెప్పుతున్నది. ౧ .మానవునకు అన్ని జీవరాసులతోబాటు కాలాతీతము లేక పరమాత్మను చేరుటకు అధికారమున్నది.౨. ఆ అధికారము అన్నిజీవరాసులలో , మానవునకే అది సాధ్యము.౩.మానవుడు,తన ఇచ్చా మాత్రముచేతనే మాయ లో పడి, మిధ్యా ప్రపంచములో తిరుగాడు చున్నాడు.౪.మిధ్యా ప్రపంచములో మానవుడు “అహము”తో ఉండుటవల్ల కర్మ చేయుచున్నాడు.౫. మిధ్యా ప్రపంచములో కర్మ వల్ల జన్మలు కలుగుతున్నాయి. ౬. ఆ జన్మలు మానవజన్మ కన్నా తక్కువ స్థాయి జన్మలైన జంతు,స్తావర రూపములుగా కూడా ఉండగలవు.౭.మానవజన్మ పొందిన జీవి, మిధ్యా ప్రపంచము అధిగమించుటకు వీలున్నది.౮.ప్రారబ్ధ కర్మ నిశ్శేషముగా అనుభవించిన జీవి మానవ శరీరము వదలును. ౧౦. కర్మ పూర్తిగా నశించిన, జీవి పరమాత్మ/కాలాతీత /మోక్షము ను పొందును.

భగవద్గీత ఈవిషయములను విశదీకరించుతూ, అందరు అడిగే ప్రశ్నకు సమాదానమిస్తున్నది. “జీవి మిధ్యా ప్రపంచములో ఉండిన ఏమగును?” జీవి,కర్మ బంధమువల్ల ,మిధ్యా ప్రపంచము వదలనియడల ఆ జీవి పరమాత్మ భావన కాలమునకు సరియైన కాలము వరకు ఈ మిధ్యా ప్రపంచములో పరిభ్రమించుతూ. తరువాత తానూ చేసిన కర్మతో ప్రలయమునందు కలిసిపోయి, తిరిగి సృష్టి మొదలైనప్పుడు ఆ కర్మతో శరీరమును పొందును.

మానవ శరీరమును పొందిన జీవి, తన మానవ శరీర ధారణా కాలమందు కోరే ప్రతి కోరిక తనకు ఆనందము, సుఖము, శాంతి కోసరమే ఉంటుంది. కాని ఈ కోరికలన్నియు అర్థ సంబంధమై ఉండుటవల్ల, తాత్కాల ఆనందము తక్క సుఖము,శాంతి దొరకవు.ఇది ప్రతి మానవ జీవి అనుభవముతో తెలిసికొన వీలున్నది.

మానవ జీవి తన శరీరదారణ వల్ల (తన పూర్వ కర్మవలన) దొరికిన జీవితకాలము ఈ అనుభూతులకోసరమే ప్రతి త్రుటి వెచ్చించును.కాని ఈ శ్రమ అంతయు క్షణికమైన ఆనందము కోసరమే గాని, శాశ్వత ఆనందము, సుఖము,శాంతి కి ఏ విధముగా కూడా పనికిరావు. ఇట్టి పరిస్థితి కి కారణము ఆ మానవునకు ప్రారబ్ధ కర్మ వల్ల వచ్చిన వాసనలనబడే త్రిగుణముల( సాత్విక,రాజసిక,తామసిక ) ప్రభావము

పరమాత్మ స్వరూపము తెలిసికొనుటకు పంచ భూతాత్మకైన వాటికిగాని, వాక్కు కు గాని,భాషకుగాని సాధ్యము కాదన్న విషయము మనకు తర్కము వల్లనే తెలుస్తుంది.అనంతమైన వాటిని గురించి పరిమితమైన వాటితో తెలిసికోనలేము.తెలియచెప్పలేము. ఒక్క మనస్సు, దానిని నియంత్రిమ్పగలిగిన బుద్ది మాత్రమే అనంతమైన దానిని ఊహించుకోనగాలుగుతవి. అటువంటి అనంతమైన పరమాత్మను తెలిసికోనవలేనన్న,బుద్ది అనంతముగా పెరిగిన తరువాతనే సాధ్యమనుటలో సమంజసము కనబడిచున్నది. ఆ విధముగా పరమాత్మను తెలిసికొనుట మానవ జీవికే సాధ్యమనుట నిర్వివాదాంశము.

మానవునకు పరమాత్మను తెలిసికొనుట అవసరమా? ఈ ప్రశ్న చాలామందికి ఆలోచనలో ఉంది. దీనికి సమాధానము మానవ జీవితమును పరిశీలించిన తరువాత తెలుస్తుంది. మానవజీవితము. సుఖ, దుఃఖ ములు సంయోగాముకదా. అందు సుఖానుభూతి కంటే దుఖానుభూతి మానవుని కలచివేస్తుంది.దుఃఖనుభూతిలో, మానవుడు కర్తవ్యము తోచక, సహాయము దొరకని పరిస్థితిలో ఏమిచేయును? తనకు కనబడని,వినపడని ఎదో ఒక శక్తి సహాయము చేసిన బాగుండునని అక్రోసించునుగదా. దీనికి గజేంద్ర మోక్ష కథ ఒక ఉదాహరణ. గజేంద్రుడు ఏమని అక్రోసించెను? ఈ సృష్టికి మూలమైనది, అందరిని రక్షింపగలది, అన్నిటికి కారణమైనది ఏదో,అది నన్ను సంకటమునుండి బయటపదవేయవలయునని. అదియే పరమాత్మ/వేదము /ధర్మము గా తెలిసికొన్నాము. గజేంద్రుడు తనకు అటువంటి శక్తి ఉన్నద్లో లేదో అను సందేహము కలిగి తనను రక్షింప తనకు తెలియని శక్తిని కోరుతాడు. ఇటువంటి అవస్థ అందరి మానవులకు ఎదో సందర్భములో తప్పక ఉంటుంది.

ఇతువంటి సంకట స్థితి లో మానవజీవి కూడా తనకు సహాయము ఏఅవ్యక్త మూలముగా దొరకినా స్వాగతము చెప్పునుకదా. ఆ అవ్యక్త శక్తి వేదము చెప్పినట్లు పరమాత్మ స్వరూపమేగాదా. మానవజీవి తన అవివేకముతో ( తాను ధరించిన శరీరమే అనుకొనుట, అహము కలిగి) ఆ సహాయమును నిరాకరించునా.

వివేకము గలిగిన మానవజీవి తాత్కాలముగా కలుగు సుఖము,సంతోషము కొరకై సహాయము తీసుకోని నప్పుడు, శాశ్వత సుఖము పొంద అవకాశమున్నదా,లేదా అని శోధించునా,లేదా. ఈ వివేకము మానవజీవికి తన కర్మ వలన, లేదా సత్సంపర్కమువలన కలుగును. పురుషార్ధములైన ధర్మ, అర్ధ,కామ ములు ఆ వరుసలో అనుభవింప దలచిన మానవజీవికి ఈ ఆలోచన తప్పక వస్తుంది. అర్ధ, కామ ముల యందె దృష్టి కల మానవ జీవికి ఇటువంటి ఆలోచన రాదు. ఇంకొక విషయము తెలిసికోవలెను.ధర్మము(వేదము.పరమాత్మ) వదలి అర్ధ,కామముల కోసరము ప్రయత్నించు వారు, తను తక్క మిగిలినివారందరూ ధర్మబద్దులు గా ఉండవలెనని అనుకుంటాడు. అప్పుడే అతని

కోరిక తీరుతుంది. అందరు ధర్మమును వదలిన అరణ్య ధర్మమే సమాజమునకు గతి. సరిగా ఇటువంటి స్థితి తోనే భగవద్గీత ప్రారంబింపబడుతున్నది.

మానవజీవికి ఇప్పుడు రెండు మార్గములున్నవి.మొదటిది అర్థ,కామములే కోరుకోవచ్చును.దీనివలన ఆ జీవికి క్షణిక ఆనందము,దీర్ఘ దుఖము, అనివరతము కర్మ సముపార్జన, దానివల్ల జనన మరణ చక్రములో తిరుగాడుట. రెండవది,ధర్మముతో కోరికలు తీర్చుకుంటూ.శాశ్వత ఆనందము పొంది మోక్షము చేరుట.మొదటి మార్గమును అనుసరించు మానవ జీవి తనకున్న ప్రత్యేక వెసులుబాటు వదలి, జంతు మార్గమున పోవుచున్నాడు. రెండవ మార్గమును అనుసరించు మానవజీవి తనకున్న వెసులుబాటుతో ఉన్నత స్థితి (మానవునకన్న ఉన్నతి – దేవస్టితి) పొందుతూ శాశ్వత ఆనంద నిలయమైన మోక్షమును చెందుతున్నాడు. అయితే, రెండవ మార్గను సులభము కాక,శ్రద్ధ అభ్యాసములవల్లనే పొంద వేలగును. ఈ రెండు మార్గముల వివిధ దసలు, పరిణామములు, కష్ట నష్టములు వేదము/ధర్మమి/పరమాత్మ విశదము చేస్తున్నది.పరమాత్మ్స అవతారమైన శ్రీకృష్ణుడు భగవద్గీతలో ఈ విషయములో, ఈ కాలమునకు ఉపయోగపడు విధముగా అర్జునుని ఉద్దేశించి (అందరు మానవ జీవులను పరోక్షముగా)విపులీకరించుచున్నాడు.రెండవ మార్గమును ఎన్నుకునే మానవజీవులు అతి తక్కువ అనికూడా వచించినాడు.

మొదటి మార్గమును ఎన్నుకునే మానవు జీవుల తపన సుఖము,సంతోషము లే. కాని వాటి సాధనకు వారు అర్థము, కామము తో ప్రయత్నించుచున్నారు. వారు కూడా పరమాత్మ స్వరూపులేకదా. అందునా వారి సంఖ్య రెండవమార్గాన్ని ఎన్నుకున్నవారి కంటే ఎన్నో వేలరెట్లు ఎక్కువ. వారికీ కూడా వారి తాత్కాలిక,జీవితకాల ఆనందము పొందు విధము,తరువాత శాశ్వత ఆనందము పొందుటకై రెండవ మార్గము తెరచుట ముఖ్యము. రెండవమార్గామును ఎన్నుకున్నవారుకూడా శరీరధారులే కావున,వారిలో పరిణత వేర్వేరుగానుండి,పరమాత్మను చేరుకొనుటకు తమకు రుచింపు వివిధ పద్ధతుల కోసరము శ్రద్ధతో వెదుకు వారు ఉంటారు. వారందరకు మార్గదర్శి భగవద్గీత. ఎవరు ఏ మార్గము ఎన్నుకున్నా,కోర్పుకునేది ఒకటే. అదే ఆనందము, దుఖమునకు దూరము. అర్థ,కామములు తో ఆనందము పొంద దలచిన వారు మిధ్యా ప్రపంచములో మయా మోహితులై, శరీరము శాశ్వతమనే భావన కలిగి ఉండుటవల్ల, శరీరము ఎల్లప్పటికి ఉండే పరిస్థితి ఆనందాదాయకమనే నిర్ణయమునకు వచ్చెదరు. అందువలన శరీరగత జీవితము శాశ్వతముగానుండ కోరేదరు. ఒకవేళ శరీరము శాశ్వతము గా ఉన్నను. అది ఒకేవిధముగా ఉండక కాలానుగుణముగా మార్పులుచెంది జర(ముసలితనము)వలన శరీరము శిధిల మగుట నిశ్చయమని గుర్తిమ్పలేకుందురు.ఒకవేళ గుర్తించిన తరువాత, జర లేని శరీరము కొరకు కోరవలేనుకదా. అనగా కోరికలు శరీరము కోసరమే పెరుగుచున్నవి. పరిణామము కర్మఫలమేక్కువగుటే!శరీరము కోసరమే, దానివలన వచ్చే ఆనందము కోసరమేకోసారమే చేయు కర్మల వలన జనన-మరణ చక్రములో తిరుగుతూ శరీరము ఖిలమగుట చూచుటయేగాక,తిరిగి మానవజన్మ పొందుటకు అర్హత కూడా పోగొట్టుకొన వచ్చు స్టితి పొందగలరు.

మానవ శరీరము కోరుకోనుటలో ముఖ్యోద్దేశము అభివృద్ధి. ఆ అభివృద్ధి వలన మానవ శరీరమే కోల్పోయే పరిస్తితి ఏర్పడడం (కోరికల వల్ల,కర్మ పెరుగుటవల్ల,అర్ధ,కామముల మీద ఆపేక్ష వల్ల) ఏ విధముగా అభివృద్ధి అనవలెను? అర్థ,కామములు ధర్మబద్దము కానియెడల అభివృద్ధి సాధ్యముకాదని తెలుస్తున్నది. ధర్మ బద్దమైన అర్థ, కామములు కర్మను నియంత్రించు చున్నవి.

మరోకవిషయము గమనింప ముఖ్యము. మానవశరీరము కోరుకోనుటలో,శరీరధారి తన గొప్పతనము, తనవ్యక్తిత్వము ఇతరులు పొగడినప్పుడే సంతోషము చెందును.అట్లే ఆత్మీయులు లేక ఆ సంతోషమునకు విలువలేదు. తనశరీరము చిరకాలముండ, ఆత్మీయులు అచిరకాలముండ సంతోషమేట్లు అనుభవించుట జరుగును?ఆత్మీయులందరూ చిరంజీవులైన,మానవజీవితము కలాతీతమగును.కాని సృష్టి అంతయుకాలలబ్ధ మగుటచే మానవులందరూ సరీరమువదలక ఉండరు. అందువలన ఆవిధముగా కూడా మానవునకు తృప్తి ఉండదు.

అసలు శరీరము, అనగా మానవ శరీరము ఎప్పటికి ఉంచుట సాధ్యమా? ఏ శరీరము, మానవ శరీరముతో సహా ఎప్పటికి ఉండుట సాధ్యము కాదు. ఎందువలన అంటే సృష్టి అంతయు కాలబద్ధము. మరి చిరంజీవ్ల మాట ఏమి? వేదము కానిం భగవద్గీత కాని చెప్పునది ,ఆత్మ అనేది అన్ని జీవరాసులలో ఉన్నది- అది కాలాతీతతము. అందువలన శరీరము వదలినను మానవ జీవి ఆత్మ సద్రుశుడేకాన, ఆత్మకు కాలాతీత ట వల్ల మరణములేదు. అది అమృతత్వము కలిగినది. చిరంజీవులైన వారు శరీరగతులు కావలనన్న కాగలరు. అందు వారి పూర్వశరీరము కూడా పొందగలరు. అంతేకాని, వారు తమ శరీరముతోనే ఉందురన్నది నిజముకాదు.

మానవుడు కాలాతీత స్టితి (పరమాత్మను) చేరినప్పుడే పూర్తి ఆనందము దొరకుననేది నిజము.

మానవజీవి అర్థ, కామములకు లోబడక ధర్మ పథములో నడచుచు, అర్థ, కామములు పొందుట వలన ఆగామి కర్మను పూర్తిగా నిరోధింప వీలున్నది. ఒకవేళ ధర్మ పథములో నడచు జీవి పెడదారి పట్టినను, వెంటనే ఆ జీవికి పెడదారిపట్టినందుకు వచ్చు శిక్ష అనుభవించిన తర్వాత తిరిగి ధర్మపథములోకి వచ్చుట తధ్యమని తెలియవలెను. ఇంత నమ్మకముగా చెప్పుటకు కారణము ఆగామి కర్మ లేకపోవడం,తరువాత సంచిత కర్మ తగ్గటం అని తెలుస్తున్నది.

ధర్మము ఇంకొక విధముగా అవసరము. మానవుడు తన కాలబధ జీవితము గడుపుటకు కావలసిన శాంతి, భయరహితము ధర్మముచే మాత్రమె సాధ్యమవుతుంది. ధర్మము లేని మానవ సమాజము, తరువాత మానవజీవితము నిరంతరమ భయభరితమై దుఃఖ మే మిగులుతుంది.ధర్మము లేని మానవజీవితం ఏవిధముగా చుచినా ఆశించిన సుఖముండదు.